ఆమెకి చాలా బెంగగా ఉంది. కోపం, దుఃఖం, చిరాకూ ముంచు కొస్తున్నాయి.

కొంప మునిగి పోతోంది రమ్మని క్లబ్ సెక్రటరీ ఫోను–తెల్లారకుండా.

బాబుకి ఎంత జ్వరం!

పైగా తివాసీమీద జారిపడ్డం.

ఈ వెధవ కొంపలో కరెంటు ఎప్పుడూ ఉండదు.

పార్టీ అయేసరికి రాత్రి పన్నెండు దాటింది. తలనిండా విస్కీ నిండినట్టుంది!

ఇం కెలాగ?

కిటికీలకి అంటుకున్న నీలపు మబ్బు ముక్కల్లా వేలాడుతున్నాయి తెరలు. నీలంగా కొద్దిగా గాలికి కదుల్తున్నాయి. తెరని చేత్తో తొలిగించి కిటికీలోంచి కిందికి తొంగి చూసిందామె. కింద తోట శీతాకాలపు ఉదయం ఎండలో ఒళ్ళు వెచ్చ చేసుకుంటోంది. తెరని సవరిస్తున్న ఆమె తెల్లని చేతివేళ్లు మబ్బులో మెరుస్తున్న చిన్న మెరుపు తీగల్లా ఉన్నాయి. చేతి వేళ్ళేకాదు, రావుగారి భార్య ఒళ్ళంతా తెల్లగా వుంటుంది. చేతి వేళ్ళేం ఖర్మ. ఆమే ఒక లావుపాటి మెరుపు. అందులో ఆ గది రావుగారి. పడక గది. ఆయనకి నీలం రంగంటే యిష్టం. అంచేత కిటికీ తెరలు నీలంగా ఉంటాయి. డన్‌లప్ పరుపుల మీద దుప్పట్లు చక్కగా మడత నలగని నీలంవి. గోడలకి అందమైన నీలం రంగు మెరుస్తూంటుంది. ఇన్ని కారణాల వల్ల ఆ చిన్న నీలాకాశంలో రా.భా. కదుల్తున్న మెరుపు.

ఎందుకు కదుల్తున్నట్టు?

(ఆమెకు ఎక్కువ కూచోడం యిష్టం లేకా?)

చిరాగ్గా ఉంది గనక. మనసు బాగో లేదు. అంటే చిరాకంటే చిరాకూ కాదు. ఆమె గుండెనిండా బెంగ రావుగారి విస్కీలో అయిసు ముక్కల్లా తేలుతోంది.

అలంకరణ బల్ల ముందు కూచుందామె. ఎదురుగా అద్దంలో తెల్లగా కనిపించిందామె. పంటితో కింది పెదవి సున్నితంగా నొక్కుకుంటూ తన వేపు చూసుకుంది. రా. భా. అంత అంతు తెలీని విచారంలో కూడా ఆమె కళ్ళు మెరిశాయి. అరచేత్తో సున్నితంగా బుగ్గలు స్పృశించిందామె. వెచ్చగా, కొంచెం బరువుగా అనిపించేయి. ఎంత? నలభై దాటుతున్నాయి–అయితేనేం తన డేట్ ఆఫ్ బర్త్ కాయితం చూపిస్తే గాని ఎవరూ నమ్మరు. నమ్మినా వెంటనే మర్చిపోతారు. "లక్ష్మి కళ ఉట్టిపడుతోం" దని ఎవరూ అనరు బహుశా. ఆమె కనుబొమలు తీర్చి దిద్దినట్టుంటాయి. అవి పెన్సిల్‌తో తీర్చి దిద్దింది గనక. రంగు పూసుకోడంవల్ల ఎర్రగా, నిండుగా ఉంటాయి పెదాలు. గోళ్లూ అంతే లేత గులాబీ రంగులో. రా. భా. ది ఖరీదైన సౌందర్యం. భారంగా నిట్టూర్చిందామె.

దాంతో ఆమెకి నిన్న సాయంత్రం పార్టీ జ్ఞాపకం వచ్చింది. శంకర్‌లాల్ 'భార్య చాలా మిశ్చివస్....లాల్ ఎదురుగా అతని మాటలన్నీ అప్పగించింది. తన ఎదురుగా కూచుని బాసుందీ తాగుతుంటే చప్పగా ఉంటుందిట. రసగుల్లా రబ్బరు చప్పరిస్తున్నట్టుంటుందిట.... ఎంత సిగ్గనిపించింది. (ఆ లాల్‌కి మరీ సిగ్గులేదు. తన అరచెయ్యి ముద్దు పెట్టుకున్నాడు!!)

హఠాత్తుగా తల భారంగా ఉన్నట్లు గుర్తొచ్చింది. ఏవిఁటో దిగులు. దీనికితోడు తల భారం. బాబు పాపం తివాసీమీద జారి పడ్డాడు. ప్చ!! సెక్రటరీ ఫోను. ప్చ!! లాల్ విన్నాడా? నా కోసం నా కోసం అంటూ రెండు పెగ్గులు గొంతులోపోశాడు. ఇంటి కొచ్చేసరికి పన్నెండు దాటింది. ఇంట్లో కటిక చీకటి. కరెంటు తగలడి పోయింది—రాత్రి చీకట్లో ఆడుకుంటూ బాబు తివాసీమీద జారిపడ్డాట్ట. కాలు బెణికింది. ఉదయం కాన్వెంటులో వర్షంలో తడిశాడు. (ఇంచుమించు చొక్కా–అంతా తడిసిపోయింది!!) ........కాలు బెణికింది. ఒళ్ళు వెచ్చబడింది. అలసి అలసి ఇంటి కొస్తే ఇంట్లో ఇదీ. ఏం చెయ్యాలో తోచ లేదు. ఆలోచన తెగకముందే ఆమె నిద్ర పోయింది రాత్రి. ఉదయానికింకా కరెంటు రాలేదు.

బాబుకి టెంపరేచరు చూడాలి. రా.భా. మెట్లు దిగి కింది గదిలోకి వెళ్ళింది. బాబు మంచంమీద పడుకుని ఉన్నాడు. తలకి మఫ్లర్. దానిమ్మ పువ్వు రంగు స్వెట్టరు. తివాసీ అంత రగ్గు. బాబుని చూడగానే రా.భా.కి దుఃఖం పొంగుకొచ్చింది. తివాసీ మీద పడ్డం అంటే మాటలా? పైగా వర్షంలో తడవడం. నుదురు నులి వెచ్చగా ఉంది. కళ్ళు తెరిచి చూసేడు బాబు. "ఉక్కపోస్తోంది మమ్మీ" థర్మామీటర్ నోట్లో పెట్టి, తల రొమ్ము మీద పెట్టుకుని, చిరుచెమటతో తడిసిన బాబు ముంగురులు సవరించిందామె. పాదరసం తొంభై తొమ్మిది దగ్గరఆగిపోయింది.990!! అడ్డమైన అలగా జనంతోనూ ఆటలాడి వర్షంలో తడిస్తే ఉండదూ?అందుకనిసున్నితంగాఇంగ్లీషులో మందలించిందామె. బాబు ఎప్పుడూ రబ్బరు బంతిలా ఎగురుతూంటాడు. "నాకు జ్వరంలేదు మమ్మీ–లెట్ మీ ప్లే" తలుపులన్నీ మూసి ఉన్నాయి. రా.భా. ఫోన్ చేసింది. రాత్రికిగాని కరెంటు రాదుట. (ఇంగ్లీషులో అడిగినా, తెలుగులో ప్రాధేయపడినా) ఆమె చేతిలో ఫోను దరిదాపు చచ్చిపోయింది. ఆమె భాష విన్న అవతలివాడు పూర్తిగా చచ్చిపోయాడు.

నిస్సహాయత, కోపం, చిరాకూ. ఒక్క జనరేటరేనా లేకపోతే కొంపలో బతకడం కష్టం!! ఆయనకేం, హాయిగా ఏ. సీ. గదిలో చుట్ట కాల్చుకుంటూంటారు. బాబు మమ్మీ పీపునానుకుని కూమన్నాడు. బాబు చాలా మిశ్చివస్ కిడ్. మొన్న సాయంకాలం షాపింగ్‌కి వెళ్తుంటే ఎంత అల్లరి చేశాడు. అప్పుడే వర్షం వెలిసింది. కారు వేగంగా తోలమంటాడు. నీళ్ళు రోడ్డు మీద నడిచేవాళ్ళ మీద చిందుతుంటే వాడికెంతో సరదా. ప్రేమగా తల నిమిరింది రా. భా.

పదిన్నర దాటుతోంది. స్నానం చేసి క్లబ్బుకి వెళ్ళక తప్పదు. ప్చ. ఇంటి వెనక భాగం నుంచి కర్ర విరుస్తున్న శబ్దం వినిపిస్తోంది.

"పోలమ్మా"


గుమ్మం దగ్గర చేతులు కొంగుతో తుడుచుకుంటూ ప్రత్యక్షమైంది పోలమ్మ. దాన్ని చూడగానే రా. భా.కి రక్తపు పోటు ఎక్కువైంది. బాబు జ్వరంతో ఒళ్ళు తెలీకుండా పడుంటే ఈ ఇడియట్ దొడ్లో ఏం చేస్తున్నట్టు? విశ్వాసం లేని జాతి.

"పుల్ల విరుసుకుంటుండా నమ్మగారూ"

ఎందుకూ? దాన్ని తగలెయ్యడానికా, వచ్చి బాబు పక్కనే కూచుని మెల్లగా విసరమని ఆజ్ఞాపించిందామె. (ఛీ. ఈ కొంపలో తన కొడుకుని చూసే దిక్కు కూడా లేదు.ప్చ.)

"ఆడికి ఒప్పజెప్పి ఒస్తా నండమ్మగారూ" పన్నెండేళ్ళ కొడుక్కి పని అప్పగించి. జాగ్రత్తగా తివాసీమీద కూచుని విసరడం ప్రారంభించింది పోలమ్మ.


స్నానాల గదిలోకి అడుగు పెడుతూండగా గుర్తు వచ్చింది రా. భా.కి. క్లబ్‌కి ఎలా వెళుతుంది? కారు రావుగారి ఆఫీసులో ఉంది. వెంటనే ఆమె మొహం చేతి గోళ్ళలా ఎర్రబడింది. చేతిలో పచ్చటి కొత్త షేంపూ సీసా విసిరి గోడకేసి కొట్టిందామె. కళ్ళలో నీళ్ళు తిరిగేయి.... అరగంట తరవాత స్నానం ముగించి కసిగా, పక్క దుప్పటీ అంత తువాలుతో తల తుడుచుకుంటూ బయటి కొచ్చిందామె. తల నొప్పి తగ్గలేదు. బాబునికూడా పార్టీకి తీసికెళ్ళినా బావుండేది. పడేవాడుకాదు. గడియారం ఎక్కడో చెవులకింపుగా పదకొండు గంటలు కొట్టింది. హడావుడిగా డ్రెస్సింగ్ రూంలోకి పరిగెత్తిందామె. కారులేదు. ఇంకెప్పుడు వెళ్ళడం?




సిరిగల తల్లులు శ్రీమహాలక్ష్ములు చింపిరి చింపిరి తలలవారిని చీదరించుకునే సోషలిస్ట్ కంట్రీలో శోషలిస్టు దృశ్యం!

సాలార్‌జంగ్ మ్యూజియం వింతలు

# క్వాన్‌యిన్ - దేవిగా మారిన దేవుడు



క్వాన్‌యిన్-చీనా దేశపు బౌద్ధంలో కరుణ దేవత

క్రీస్తు శకం ఒకటవ శతాబ్దంలో చైనా దేశంలో ఒక తగాదా తలెత్తిందట: భారతదేశం నుంచి ప్రాకివచ్చిన బౌద్ధ మతం లోని ముఖ్య దేవత - అవలోకితేశ్వరుణ్ణి - మగదేవతగా మన్నన చేయాలా, దేవి (ఆడ)గా ఆరాధించాలా అని.

ఒక వర్గంవారు చీనా రాకుమారి "మియావోషిన్" అనే ఆమెను బౌద్ధంలోనికి తీసుకొని కరుణామయిగా కొలుద్దామన్నారు. ఇంకొక ముఠా "ఛున్‌టీ" అనే ఉషాదేవిని పూజిద్దామన్నారు. మూడో గ్రూపు భారతదేశపు అవలోకితేశ్వరుణ్ణే ఏ మార్పులు చేయకుండా వుంచుకొని పురుష పుణ్యమూర్తిగా వేడుకుందాం అన్నారు. చారిత్రికంగా ఈ కలహం ఎంతవరకు యధార్థమో తెలియదు కాని,అవలోకితేశ్వరుడికి సంబంధించినంత వరకు ఆఖరుకు ఆడరూపం అనివార్యమే అయింది. ఒకటవ శతాబ్దం నుంచీ మగదేవతగా మర్యాదలందుకొన్న ఈ అవతార పురుషుడు చీనా వారి· అభిమతానుసారం తన ఊరూ, పేరూ పోగొట్టుకొని క్వాన్‌యిన్ అనే దేవిగా రూపాంతరం పొందాడు, 13 వ శతాబ్దం తర్వాత.

పురుష పుంగవుణ్ణి స్త్రీ దేవిగా మార్చుకోవాలనుకోటానికి చీనా బౌద్ధీయులకు ఒక బలమైన కారణం కూడా లేకపోలేదు. ఇండియానుంచి వచ్చిన బౌద్ధంలో దేవుళ్ళందరూ మొగాళ్ళే! దేవి పూజ టిబెటన్ నేపాలీ బౌద్ధాలలో కొన్ని శతాబ్దాల తర్వాత గాని రాలేదు. మరి, ఈ లోపుగా చైనాలో బౌద్ధం ప్రబలాలంటే అందులోనూ స్త్రీ జాతిని ఆకర్షించాలంటే కనీసం ఒక ఆడదేవత లేకపోతే యెలా? అందుకే క్వాన్‌యిన్ అనివార్యమైంది. చైనా వారి బౌద్ధ మతంలో.

చైనాలో శతాబ్దాల తరబడి అధికార మతంగా చెలామణి అయిన బౌద్ధంలో క్వాన్‌యిన్‌కు వున్నంత గౌరవం, మన్నన మరే యితర దైవానికీ లేదంటారు. ఈమెను పూజిస్తే సంతానం కల్గుతుంది. నరకలోకంలో కొంత శిక్ష తగ్గాలంటే ఈ దేవి జోక్యం అవసరం. పడవ ప్రమాదంలో పడిన నావికులు బ్రతికి బైటపడాలంటే ఈమెను వేడుకోవాల్సిందే. కళారూపాల్లో సాధారణంగా ఈమె కరుణ వుట్టిపడే దయామయిగానే కనబడుతుంది. పింగాణీ, లోహం, కత్తి, కుంచె- వేటితో చేసినా ఈమెకుండే ముఖ్య విషయాలు ఇవి. ఒకచేయి వర ముద్రలో రెండో చేతిలో కుండిక, పద్మాసనం విగ్రహాలున్న కిరీటం, మెడలో హారం, వొంటిమీద అల్లల్లాడుతున్న బట్టలు. ఈ ప్రక్కన వేసిన బొమ్మ పంచలోహంతో తయారు చేసిన 19 వ శతాబ్దపు క్వాన్‌యిన్. సాలార్‌జంగ్ మ్యూజియపు కళా ఖండాల్లో ముఖ్యమైంది.

—బి. కోటయ్య

---

వెరీ నేస్టీ దే!! కంగారు కంగారుగా కనుబొమలు దిద్దుకుంటుంటే తోటలోంచి గావుకేక వినిపించింది. పోలమ్మ కొడుకు. రంకెలు పెడుతున్నాడు. చలవ కళ్ళద్దాలు పెట్టుకుంటూ టాక్సీకి ఫోన్ చెయ్యడానికి హడావుడిగా గదిలో కొచ్చింది రా! భా. మంచం మీద ఏదో ఇంగ్లీషు పత్రికతో విసురుకుంటున్నాడు బాబు. బాబు పక్కన పోలమ్మ లేదు. పోలమ్మని పదునులేని కత్తితో చిన్న చిన్న ముక్కలుగా నరికెయ్యాలనిపించింది రా.. భా. కి. పోలమ్మ కోసం అరిచేలోగా ఏడ్చుకుంటూ అదే వచ్చింది. (అబ్బ! ఎందుకంత గొంతు చించుకుని ఏడవడం!!)

"బిడ్డ కాలిరిగి పోయింది తల్లో - రగ్తం పయం అమ్మగారూ. నే సూశ్నేను తల్లో. డాట్రు బాబుకి పోన్జెయ్యండమ్మా...."

రా. భా. నోట మాట రాలేదు. భయంకరమైన ఆగ్రహం వల్ల కళ్ళే కొద్దిగా చమర్చాయి.

"రగ్తం అమ్మా. పోన్జెయ్యండి తల్లో" కాలు విరుచుకోకుండా కిటికీలు విరపడం రాని వాజమ్మ వాటి జోలికెందుకు వెళ్ళడం. అయినా వేళాపాళా లేకుండా కటికీలు కొట్టడమే దరిద్రం. బ్లడీ ఇంబసైల్ (Bloody imbecile).

డాక్టరొచ్చి కట్టు కటి వెళ్ళేడు.

పోలమ్మని గదిలోనే తగలడి, అంతా అయింది గనక బాబుకి విసరమని హుకుం చేసిందామె.

ఆకలిగొన్న కాళిలా గంట ఆలస్యంగా టాక్సీ ఎక్కింది రా.భా.

ఇంచుమించు అదే రూపంలో రావుగారికి సాయంకాలం హాల్లో సాక్షాత్కరించిందామె. పక్కనే కూర్చున్నారాయన. నోట్లో పెట్టుకున్న సిగార్‌ని ఊడపీకి ఏష్ట్రేలో కుక్కుతూ ఆయన్ని ఒకే ఒక ప్రశ్న వేసింది రా.భా.

"ఆ ముండని వన్లోంచి వెంటనే తీసి పొమ్మంటారా,నన్ను పొమ్మంటారా?"